వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడండి

జలమండలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్ మార్చి 20: వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జలమండలి అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ తో పాటు సమీప ప్రాంతాల్లో మంచినీటి సమస్యలు తీర్చేందుకు రూ .67 లక్షలతో చేపట్టిన పైపులైన్ పనులను గురువారం ఎమ్మెల్యే దానం నాగేందర్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌తో కలిసి ప్రారంభించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14 నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనకాల ఇందిరానగర్ వరకు కాలం చెల్లిన మంచినీటి పైపులైన్ స్థానంలో 450 ఎమ్ఎమ్ డయా పైప్‌లైన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలోనే నిధులు మంజూరయ్యాయి. కాగా ప్రధాన రోడ్డుపై తవ్వకాలు జరపడంలో ట్రాఫిక్ కష్టాలు వస్తాయనే కారణంతో కొన్ని నెలలుగా అనుమతులు లభ్యం కాలేదు. ఇటీవల ట్రాఫిక్ విభాగం నుంచి రోడ్డు తవ్వకాల కోసం అనుమతి లభించడంతో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బస్తీలో కాలనీలో నీటి సమస్యలపై ఫిర్యాదులు రావడం ప్రారంభమైందని, మంచినీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జలమండలి జీఎం హరిశంకర్‌ను ఆదేశించారు.

లోప్రెషర్ సమస్యలు వచ్చే ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎప్పటికప్పుడు సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. కొత్త పైపుల నిర్మాణం కోసం పది రోజులు రోడ్డు తవ్వకాల అనుమతి ఉన్నందున జాప్యం లేకుండా పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం హరిశంకర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రాంబాబు, నేతలు మామిడి నర్సింగరావు, జ్యోతి కిరణ్, సునీల్, దీపా దేవి, బస్తీ నేతలు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో తాగునీటి పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వెంకటేశ్

కార్మికుల వేతనాలు చెల్లించాలి

కాటేదాన్‌లోని ఇండస్ట్రీయల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 20: కార్మికుల సమస్యలు పరిష్కరించి వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక వాడ ప్రాంతంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కాటేదాన్ ఇండస్ట్రీయల్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ రోడ్లపై చెత్తాచెదారాలు తొలగిస్తూ రోడ్లు, బస్తీలు, కాలనీలను శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల పట్ల వివక్ష వహించవద్దన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో కేవలం 13 మంది మాత్రమే శానిటేషన్ సిబ్బంది ఉన్నారని పరిశ్రమల ఆధారంగా సిబ్బందిని పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించి కార్మికులకు సేఫ్టీ కిట్స్ అందించాలన్నారు. కార్మికులకు రూ. 19,600 వేతనం అమలు చేసి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐలా ప్రధాన కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

హిమాయత్ నగర్ , మార్చి 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసీడీఎస్‌కి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని ఆల్ ఇండియా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఫెడరేషన్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.వి.విజయలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్‌నగర్ లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో అసోసియేషన్ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ చాలీచాలని వేతనాలు పొందుతూ వెట్టి చాకిరి చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, పెన్షన్ రూ. 10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు పి.ప్రేంపావని, అధ్యక్షురాలు సాయి ఈశ్వరి, నేతలు ప్రసాద్, సీతా మహాలక్ష్మి, సుమతి, సరస్వతి, మణి, అరుణ, భాగ్యలక్ష్మి,రమ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న విజయ్ కుమార్

హిమాయత్ నగర్ , మార్చి 20: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై బాధ్యత ఉందని పలువురు వక్తలు అన్నారు. నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు గ్రీన్ ట్రెండ్స్ మార్గదర్శక పర్యావరణ స్థిరత్వం అంశంపై జరిగిన అంత ర్జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి.యాదగిరి, బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ్‌కుమార్, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించుకుంటే భావితరాలకు మనుగడ ఉండటంతో పాటు ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్య నారాయణరెడ్డి, డాక్టర్ రామలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ సునీత, డాక్టర్ గడ్డం ఆదాము,డాక్టర్ గంగాధర్, డాక్టర్ రాజశేఖర్, సీహెచ్. రాజేశ్వర్, డాక్టర్ గిరిధర్, డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ భిక్షపతి, రవికుమార్, కడారి శ్రీనివాస్, సీవీఎల్ నారాయణ, మనోజ్ కుమార్,గోవింద్, శ్రీనాథ్ పటేల్ పాల్గొన్నారు.

మందకృష్ణతోనే వర్గీకరణ సాధ్యం కాలేదు

ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సతీశ్ మాదిగ

సమావేశంలో మాట్లాడుతున్న సతీశ్ మాదిగ

ఖైరతాబాద్, మార్చి 20 : వర్గీకరణ ఫలం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఒక్కరితోనే సాధ్యం కాలేదని, ఎందరో త్యాగధనుల కృషి ఉందని ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సతీశ్ మాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలితం బీజేపీకి దక్కాలని మందకృష్ణ ఎంతో తాపత్రయం పడుతున్నారన్నారు. స్వయంగా ఆ పార్టీ అజెండాను ఇక్కడ అమలు చేయాలన్న ప్రయత్నంలో ఉన్నారన్నారు. ఆయన వేసుకున్న నల్ల కండువా వెనుక బీజేపీ అజెండా దాగి ఉందని ఆరోపించారు. వర్గీకరణ ఎందరో అమరుల త్యాగఫలితమేనన్నారు. వారి త్యాగాలను గుర్తించి ప్రభుత్వం వర్గీకరణను ఇక్కడ ప్రవేశపెట్టిందన్నారు. 2029 ఎన్నికల బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్న ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో శ్రీను, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి

గోల్నాక, మార్చి 20: స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రేమ్‌నగర్‌లో రిషి విద్యానికేతన్ హైస్కూల్ వద్ద కచ్చామెోరీ కుంగి పోయి మురుగు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం ఆయన సమస్యను పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కొత్త మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్తీ వాసులు ఉన్నారు.

నిమ్స్ వద్ద చలివేంద్రం ఏర్పాటు

ఖైరతాబాద్, మార్చి 20: మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిమ్స్‌కు వచ్చే రోగులు, వారి సహాయకుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముంచుకొండ ప్రకాశం, డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్, అరుణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ప్రకాశం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూ వస్తున్నామని, ప్రతి రోజూ పదివేల లీటర్ల నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతినిస్తే ప్రతి ప్రభుత్వ దవాఖాన వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్లు శ్రవణ్, ఆదినారాయణ, మల్లేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, చిత్రంలో ప్రకాశం తదితరులు

కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో..

దరఖాస్తు చేసుకోవాలి

బండ్లగూడ, మార్చి 20: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా కాలేజీ ఖాన్‌లో గల కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో పనిచేసేందుకు ఓ మహిళ సిబ్బంది కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఈనెల 22 లోపు పాఠశాలలో తమను నేరుగా సంప్రదించవలసిందిగా ఆమె కోరారు. లేదా 96 7676 9280, 63045 30160 ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

బీసీఏ పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చేనెల మూడవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా

ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రీవాల్యుయేషన్ ఫలితాలతోపాటు ఎంఫార్మసీ (పీసీఐ) మొదటి, రెండు, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. inలో చూసుకోవాలని సూచించారు.

'రివాల్యుయేషన్' కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లొమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారు లు తెలిపారు. ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 25లోగా టీఎస్ ఆన్‌లైన్ కేం ద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నా రు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

చోరీ చేసింది సనా డాన్ కొడుకులే..

డైమండ్ హిల్స్ చోరీ ఘటన

బంజారాహిల్స్, మార్చి 20: ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డైమండ్ హిల్స్‌లో చోరీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చోరీకి పాల్పడింది గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న పాత నేరస్తురాలు సనా డాన్ కొడుకులు అని పోలీసులు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే..

షేక్‌పేట సమీపంలోని డైమండ్ హిల్స్ కాలనీకి చెందిన మహమ్మద్ ముజాహిద్ కమల్ ఆస్ట్రేలియాలో ఉంటారు. జనవరిలో నగరానికి వచ్చిన ముజాహిద్ గత మంగవారం రంజాన్ మాసం కావడంతో ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహా ఇఫ్తార్ విందుకోసం బందువుల ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగింది. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు 34 తులాల బంగారం, సుమారు రూ 4.5 లక్షల నగదు, విదేశీ కరెన్సీ తస్కరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణలో భాగంగా సీసీ ఫుటేజ్ తో ఇద్దరు నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారని తెలుస్తుంది. కాగా చోరీ చేసిన నిందితులిద్దరూ గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు చోరీలకు పాల్పడిన పాత నేరస్తురాలు సనా డాన్ కొడుకులు అని సమాచారం. వీరిద్దరినీ రహస్య ప్రాంతంలో విచారిస్తూ వివరాలు సేకరిస్తున్నారు. ఈ చోరీ కేసులో సనా పాత్ర ఉందా అనే కోణంలో విచారిస్తున్నారు. నిందితుల వివరాలను శుక్రవారం వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తోంది.

నీటి వనరులను బట్టి పంటలు సాగు చేసుకోవాలి

డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనిత

వ్యవసాయ యూనివర్సిటీ ,(హైదరాబాద్) మార్చి 20:నీటి వనరులను బట్టి వివిధ పంటలను సాగు చేయాలని ,అందుకు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వాటర్ అండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (వలంటరీ)డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం. అనిత అన్నారు. గురువారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో ప్రధానంగా ,తెలంగాణ రాష్ట్రంలో సాగుకు వనరులు గతం కన్నా మెరుగుగా ఉన్నాయని అయితే వాటిని దృష్టిలో ఉంచుకొని వివిధ పంటలు సాగు చేసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ వాటర్ మిషన్ మినిస్ట్రీ ఆఫ్ డిపార్ట్మెంట్ జలశక్తి నిధులతో రాష్ట్రవ్యాప్తంగా అధికారులకు ,వ్యవసాయదారులకు ప్రత్యేక సమావేశాలు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో విడతల వారీగా సమావేశాలు ఏర్పాటు చేశారని ఇటీవల నాగర్ కర్నూల్ ,సిద్దిపేట, నిర్మల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ,నారాయణపేట, ఆసిఫాబాద్ భూపాలపల్లి ,కొత్తగూడెం ,ములుగు వ్యవసాయ అధికారులు,రైతులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు ఎక్కువగా బోరుబావులపై ఆధారపడి వివిధ పంటలను సాగు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సద్వినియోగపరచుకొని అందుకు అనుకూలంగా పంటలు సాగు చేసి ,అధిక దిగుబడులు ,లాభాలు పొందాలని ఆమె సూచించారు. సమీపంలోని అనుభవజ్ఞులైన ఫర్టిలైజర్స్ డీలర్స్ వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ నరేందర్ పాల్గొని పలు సూచనలు చేశారు.

యువతిని వేధించిన కానిస్టేబుల్

అరెస్ట్ చేసిన పోలీసులు

వెంగళరావునగర్, మార్చి 20:యువతికి ఇష్టం లేకపోయినా వేధింపులకు పాల్పడుతున్న పోలీస్ కానిస్టేబుల్‌ను ఎస్.ఆర్.నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పేట్ల బురుజు హెడ్ క్వాటర్లో ఏ.ఆర్.కానిస్టేబుల్ గా పనిచేస్తున్న తేమలి పుజారి పరమేష్ (25)కు ఎస్. ఆర్. నగర్ ఎస్.ఆర్.టీ కాలనీలో నివాసముంటున్న 20 ఏళ్ల యువతితో పరిచయం ఏర్పడింది. బీటెక్ చదువుకుంటున్న ఆమె ఓ రోజు నెక్లెస్ రోడ్డులోని లేక్ వ్యూ పార్కు వెళ్లగా పరిచయమైన పరమేష్ ఫోన్ నెంబర్ తీసుకుని ఫోన్లు చేస్తూ,మెసేజ్ లు పంపి స్నేహం పెంచుకున్నాడు.మంచి వ్యక్తిగా అని అతడిని నమ్మింది.ఓ రోజు ఎస్. ఆర్. నగర్‌లోని ఓ కాఫీ షాప్ లో కలిసినప్పుడు ఆమె ఫోన్ తీసుకుని కాంటాక్ట్స్ అన్ని అతడి ఫోన్‌కు బదిలీ చేసుకున్నాడు. అనంతరం బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు.

నిన్ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని వేధింపులకు గురి చేయసాగాడు. దీంతో విషయాన్ని ఆమె తల్లిదండ్రులకు చెప్పడంతో పరమేష్‌ను మందలించారు. అయినా అతడిలో మార్పు రాకపోగా తాను చెప్పినట్లు వినకపోతే ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాతో పాటు కాంటాక్ట్స్‌లో ఉన్న వారందరికీ పంపుతానని బెదిరింపులకు దిగడంతో భయపడిపోయి పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఈ మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బడ్జెట్ లో చేనేత రంగానికి అన్యాయం

హిమాయత్ నగర్ , మార్చి20: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025– 26 బడ్జెట్‌లో చేనేత రంగానికి తగినంత బడ్జెట్ కేటాయించకుండా అన్యాయం చేసిందని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు టి.వెంకట్రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.371 కోట్లు నామమాత్రంగా కేటాయించి చేనేతకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపిందని విమర్శించారు. స్వయం సహాయక మహిళా సంఘాల్లోని 65లక్షల మందికి నాణ్యమైన రెండు చీరలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిధులు కేటాయింపులు చేయకుండా నేతన్నలను, మహిళలను దగా చేసిందని విమర్శించారు. చేనేత కార్మికులకు పనికల్పించి వారి సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్ పునః సమీక్షించి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

బీసీల సాధికారత కోసం..

మరింత కృషి చేయాలి

వ్యవసాయ యూనివర్సిటీ,(హైదరాబాద్)మార్చ్ 20 :బీసీ రిజర్వేషన్ పెంపు పట్ల ఉద్యోగులు, విద్యార్థులు , ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీ ,కొండా లక్ష్మణ్ ఉద్యాన యూనివర్సిటీ ,పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రిజర్వేషన్ పెంపుతో బీసీలకు న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు భిక్షపతి, డాక్టర్ కవిరాజు డాక్టర్ సతీష్ ,లోకేష్ ,రమేష్ ,దశరథ్ ,షర్ఫుద్దీన్, చెంచు రామయ్య ,సాయి కిరణ్, ఉమేష్ తదితరులు మాట్లాడారు. భవిష్యత్తులో బీసీల సాధికారత కోసం మరిన్ని న్యాయమైన నిర్ణయాలు తీసుకోవాలని, ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

నేటి నుంచి పది పరీక్షలు

- సీసీ నిఘాలో ప్రశ్నాపత్రాలు..
- ఖైరతాబాద్ జోన్‌లో 35 కేంద్రాలు
- పరీక్షలు రాయనున్న 8133 మంది విద్యార్థులు

జూబ్లీహిల్స్,మార్చి 20: నేటి నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభం కానుండగా 5 నిమిషాల గ్రేస్ టైమ్ ఇస్తున్నారు. అయితే మొదటి రోజు పరీక్షా కేంద్రానికి 1 గంట ముందు చేరుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. ఖైరతాబాద్ జోన్ లో 35 పరీక్ష కేంద్రాల్లో 8133 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇందులో 30 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2003 మంది విద్యార్థులు.. ప్రైవేట్ పాఠశాలల నుంచి 6130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. శుక్రవారం ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగనుండగా సమీపంలోని పోలీసు స్టేషన్ నుంచి 1 గంట ముందు కస్టోడియన్ సమక్షంలో పటిష్ట భద్రత మధ్య పరీక్షా కేంద్రాలకు పేపర్లు తరలించి ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరాల నిఘాలో ఓపెన్ చేయనున్నారు.

పదో తరగతి పరీక్షలు జరగనున్న యూసుఫ్‌గూడ పరీక్షా కేంద్రం

మధ్యాహ్నం 12:30 గంటలకు పరీక్ష ముగిసిన వెంటనే పటిష్ట నిఘా మధ్య జవాబు పత్రాలను నిర్దేశిత పోస్టాఫీసులకు తరలించనున్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందని అధికారులు తెలిపారు.

పేదలకు డబుల్ ఇండ్ల పట్టాలు పంపిణీ

శంషాబాద్ రూరల్, మార్చి 20 : శంషాబాద్ మండలంలోని హమిదుల్లానగర్ గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేయలేదు. దీంతో లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి పలుమార్లు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి గురువారం 20 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ సొంతింటి కళ కోసం వేచిచూసిన పేదలకు సర్టిఫికెట్లు పంపిణీ చేయడంతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్, మాజీ జడ్పీటీసీ తన్విరాజు, మాజీ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్, సహకార సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్, చంద్రారెడ్డి, నీరటి రాజు, మోహన్‌నాయక్, శ్రీకాంత్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలం హమిదుల్లానగర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, తదితరులు

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తీరుపై .. కాంగ్రెస్ నాయకులు నారాజ్

బండ్లగూడ: గండిపేట మండలం పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా తాము పార్టీని నమ్ముకొని ఉన్నామని తమకు తెలియకుండా ఉన్న పట్టాలను పంపిణీ చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు మన్నె మోహన్ ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఒక నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధి ఒక పార్టీలో కొత్త పాత నాయకుల మధ్య చిచ్చు రేపడం కరెక్ట్ కాదన్నారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేకమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నప్పటికీ వారికి ఎవరికీ సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.

జియోగ్రాఫికల్ సర్వేకు సహకరించాలి : డీసీ

అబిడ్స్, మార్చి 20: జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న జియోగ్రాఫికల్ సర్వేకు ప్రజలు సహకరించాలని జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దుబ్బాక లావణ్య కోరారు. సర్కిల్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. సర్వేయర్లు బస్తీలలోని ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడతారని వారికి ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే కోసం ఏజెన్సీ ద్వారా స్టాఫ్‌ను రిక్రూట్ చేసినట్లు తెలిపారు. వారు నివాసాలకు వెళ్లి సర్వే చేయడంతో పా